


జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 8 | జనవరి | 2026 ◆ పేజీలు : 4

# మున్సిపల్ ఓటర్ జాబితాపై అభ్యంతరాలను పరిష్కరించాలి

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని
- మున్సిపల్ ఓటర్ జాబితా తదితర అంశాలపై ఎన్నికల సంఘం కమీషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఓటర్ జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని అన్నారు.మున్సిపల్ ఓటర్ జాబితా తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, అధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్షించగా, ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ జిల్లాల వారీగా ఓటరు జాబితాలపై వచ్చిన అభ్యంతరాల వివరాలను సమీక్షించి మాట్లాడుతూ, ఈ నెల 12 వ తేదీ నాడు వార్డుల వారిగా ఫోటో ఎలక్టరోల్స్ జాబితా ప్రచురించడంతో పాటు, 13వ తేదీన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలను ప్రచురిస్తామని తెలిపారు. 16వ తేదీన తుది పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రచురించి, పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటో ఎలక్టరోల్స్ ప్రచురిస్తామని వెల్లడించారు. అభ్యంతరాలు, ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా

మిగతా 2 లో...






# లోకల్ టూ గ్లోబల్...

- కూసుమంచి హీరోకి. అవార్డుల పంట
- చిన్న ఫిల్మ్ కు ఇంటర్నేషనల్ అవార్డులు
- 75 ఇంటర్నేషనల్ అవార్డులందుకున్న 'జాన్' అనే మ్యూజికల్ ఫిల్మ్
- కూసుమంచి కి చెందిన రాజీవ్ సిద్ధార్థ్ కు బెస్ట్ డైరెక్టర్ అవార్డు
- విమర్శకుల ప్రశంసలు అందుకుంటున్న కూసుమంచి కుర్రోడు.

అతి చిన్న గ్రామం నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన యువకుడి కథ ఇది.. మారుమూల గ్రామానికి చెందిన ఈ యువకుడు సినిమాలో హీరోగా, డైరెక్టర్ గా అంతర్జాతీయ స్థాయి అవార్డులను అందుకుంటూ ప్రశంసలు అందుకుంటున్నాడు. లోకల్ టూ గ్లోబల్ అనే తీరులో ఆయన ప్రయాణం సాగుతోంది.. హీరోగా మొదటి సినిమాతోనే తన హీరోయిజం చూపించిన ఆ యువకుడు ప్రస్తుతం డైరెక్టర్ గా సూపర్ డూపర్ హిట్ అందుకున్నాడు. ఆయన తీసిన మొదటి మ్యూజికల్ ఫిల్మ్ కు 75 ఇంటర్నేషనల్ అవార్డులను అందుకున్నారు.ఆ యువకుడు ఎవరు..? ఎందుకు అవార్డులు వచ్చాయి. ఎన్ని అవార్డులు వచ్చాయో. పూర్తి వివరాల్లో చూద్దాం.

● పాలేరు ఆర్సీ , ప్రజాజ్యోతి

# ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లను ఆకస్మిక తనిఖీలు చేసిన డి.ఎం.హెచ్.ఓ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు ఖమ్మం పట్టణంలోని వైరా రోడ్డులో గల సమత నర్సింగ్ హోమ్, సత్య స్కానింగ్, డయాగ్నస్టిక్ సెంటర్,సిరిన్ స్కానింగ్ స్వంటర్లను ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్ట విరుద్ధమని, ప్రతి రేడియోలాజిస్ట్,గైనకాలాజిస్టులు పి.సి.పి. ఎన్. డి.టి. చట్టం నియమ నిబంధనలకు పూర్తిగా లోబడి గర్భిణీ స్త్రీలకు స్కానింగ్లు నిర్వహించాలని

మిగతా 2 లో...



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన
## మంత్రి తుమ్మల,ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి జనవరి07(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వారి నివాసంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి తుమ్మల సమక్షంలో ఖమ్మం మున్సిపాలిటీ నుంచి పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీలోకి సీఎం సమక్షంలో

మిగతా 2 లో...



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి తుమ్మల,ఎమ్మెల్యే రాగమయి

(మొదటి పేజీ తరువాయి...)

కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా సీఎం చిత్రపటాన్ని హిమాలయ ఎవరెస్టుపై ఎగరవేసిన సత్తుపల్లికి చెందిన యువకుడు మోహిత్ కుమార్ సత్తుపల్లి శాసన సభ్యురాలు ముఖ్యమంత్రికి కల్పించి,ఆయన చిత్రపటాన్ని అందజేశారు. ఎవరెస్టు శిఖరం అధిరోహణకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ముఖ్యమంత్రిని ఆయన కోరారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి అధికారులకు సిఫార్సు చేస్తూ సంతకం చేశారు. సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు మట్టా చెన్నారావు ఆయనను కలిసినారు. అనంతరం సత్తుపల్లి ఎమ్మెల్యే నియోజకవర్గ సమస్యలపై, అభివృద్ధిపై, హాస్పిటల్ ప్రారంభోత్సవాల కోసం సత్తుపల్లి కి రావాలని ముఖ్యమంత్రి కి ఆహ్వానం అందించారు. వారి వెంట తుమ్మల తనయుడు యుగంధర్ ఉన్నారు.

## ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లను ఆకస్మిక తనిఖీలు చేసిన డి.ఎం.హెచ్.ఓ

(మొదటి పేజీ తరువాయి...)

, ఎందుకోసం స్కానింగ్ చేస్తున్నారో గర్భిణీ స్త్రీకి తెలియజేసి ఆమె అనుమతి పత్రాన్ని కూడా ఫాం 'ఎఫ్' తో పాటు జతచేసి పెట్టాలని, 'ఇచట గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయబడవు. చేసినవారు చట్టరీత్యా శిక్షార్హులు' అని వెయిటింగ్ హాల్ లో అందరికి కనిపించే విధంగా బోర్డ్ పెట్టాలని,స్కానింగ్ రిపోర్టులను ఆన్లైన్, ఆఫ్లైన్ లో ప్రతినెలా సబ్మిట్ చేయాలని, జిల్లాలో, రాష్ట్రంలో ఆడపిల్లల శాతం తగ్గిపోతున్నదని,అబార్షన్లు చేయవద్దని,భ్రూణహత్యలు మహాపాపమని,స్కానింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా వుందని, డాక్టర్లు నైతికంగా ప్రవర్తించాలని, స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో లేనప్పుడు స్కానింగ్ రూంలకు తాళం వేసి ఉంచాలని, పి.సి.పి.ఎన్.డి.టి. చట్టం ప్రకారం కఠిన చర్యలు చేపడతామని, తనిఖీల్లో భాగంగా స్కానింగ్ కేంద్రాలు నిర్వహిస్తున్న సేవలు, రిజిస్టర్లు, రికార్డులు మరియు నిబంధనల అమలును పరిశీలించారు. ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలు క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్స్ చట్టం, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సమతా నర్సింగ్ హోమ్ , డా.బుగ్గవీటి సమతా,సిరిస్ సి.టి. స్కానింగ్,డయాగ్నస్టిక్ సెంటర్ డా.జి.అనిల్ కుమార్ లకు సూచించారు. లింగ నిర్ధారణకు సంబంధించిన ఏవైనా నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లయితే వాటిని తీవ్రంగా పరిగణించి,సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు చేపడతామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు హెచ్చరించారు.

## మున్సిపల్ ఓటర్ జాబితాపై అభ్యంతరాలను పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి...)

పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. 2025 సంవత్సరం సంబంధించి 3వ సప్లిమెంటరీ ఓటరు జాబితా నవంబర్ 15వ తేదీన విడుదలైందని, దాని ప్రకారం పట్టణాలలో వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా జనవరి 1వ తేదీన విడుదల చేశామని తెలిపారు. అవసరమున్న అన్నిచోట్లా వెబ్ కాస్టింగ్ కు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ జాబితా లపై 192 అభ్యంతరాలు రాగా, ఇప్పటికి 129 అభ్యంతరాలను పరిష్కరించినట్లు, మిగులు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించ నున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఉన్న సిబ్బంది డాటాను మునిసిపల్ ఎన్నికల లోను తీసుకోనున్నట్లు అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, మున్సిపల్ కమీషనర్లు శ్రీనివాస రెడ్డి, సంపత్, నర్సింహ, రామచందర్ రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు హాస్పిటల్ ప్రారంభోత్సవానికి రండి

### ఆరోగ్య శాఖ మంత్రి రాజ నరసింహకి ఎమ్మెల్యే ఆహ్వానం

**సత్తుపల్లి జనవరి07(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరులో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వైద్యశాల ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉండటంతో, తెలంగాణ రాష్ట్ర మంత్రి నరసింహ వారిని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హైదరాబాద్ సెక్రటేరియట్ వారి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. ఈ సందర్భంగా హాస్పటల్ ప్రారంభోత్సవానికి తప్పకుండా రావాలని, అలాగే సత్తుపల్లిలో దయాలసిస్ సెంటర్ మంచిగా నడుస్తుంది అని, కల్లూరు కూడ ఒక దయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని, దీనివలన ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని మంత్రికి ఆమె విన్నవించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో నిర్ణయం తీసుకుంటానని అన్నారు.






# లోకల్ టూ గ్లోబల్...

- కూసుమంచి హీరోకి. అవార్డుల పంట
- చిన్న ఫిల్మ్ కు ఇంటర్నేషనల్ అవార్డులు
- 75 ఇంటర్నేషనల్ అవార్డులందుకున్న 'జాన్' అనే మ్యూజికల్ ఫిల్మ్
- కూసుమంచి కి చెందిన రాజీవ్ సిద్ధార్థ్ కు బెస్ట్ డైరెక్టర్ అవార్డు
- విమర్శకుల ప్రశంసలు అందుకుంటున్న కూసుమంచి కుర్రోడు.

**అతి చిన్న గ్రామం నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన యువకుడి కథ ఇది.. మారుమూల గ్రామానికి చెందిన ఈ యువకుడు సినిమాలో హీరోగా, డైరెక్టర్ గా అంతర్జాతీయ స్థాయి అవార్డులను అందుకుంటూ ప్రశంసలు అందుకుంటున్నాడు. లోకల్ టూ గ్లోబల్ అనే తీరులో ఆయన ప్రయాణం సాగుతోంది.. హీరోగా మొదటి సినిమా తోనే తన హీరోయిజం చూపించిన ఆ యువకుడు ప్రస్తుతం డైరెక్టర్ గా సూపర్ డూపర్ హిట్ అందుకున్నాడు. ఆయన తీసిన మొదటి మ్యూజికల్ ఫిల్మ్ కు 75 ఇంటర్నేషనల్ అవార్డులను అందుకున్నారు.ఆ యువకుడు ఎవరు..? ఎందుకు అవార్డులు వచ్చాయి. ఎన్ని అవార్డులు వచ్చాయో. పూర్తి వివరాల్లో చూద్దాం.**

● పాలేరు ఆర్సీ , ప్రజాజ్యోతి

**చిన్న వయస్సు నుంచే సినిమా రంగం పై మక్కువ**

ఖమ్మం జిల్లా, కూసుమంచి గ్రామానికి చెందిన బి. చంద్రు, వినోద దంపతులు వ్యవసాయం సాగు చేసుకుంటూ ప్రస్తుతం కూసుమంచి గ్రామంలో జీవనం సాగిస్తున్నారు. వారి కుమారుడైన 'రాజీవ్ సిద్ధార్థ్' చిన్న నాటి నుంచి ఖమ్మంలో చదువుకున్నారు. ఎక్స్ లెంట్ కాలేజీలో ఇంటర్ మీడియట్, కిట్స్ కాలేజీలో బిటెక్ పూర్తి చేశాడు. సినిమా రంగంపై మక్కువ పెంచుకున్న రాజీవ్ 20 ఏళ్ల వయస్సులో హైదరాబాద్ వెళ్లి నటనపై దృష్టి సారించాడు. ఈ రంగంపై తల్లిదండ్రులకు ఇష్టం లేకపోయినప్పటికి వారిని ఒప్పించిన రాజీవ్ సినిమా రంగంపై మక్కువతో హైదరాబాద్ లో ఉండిపోయాడు. ముందుగా ప్రముఖ టీవీ ఛానళ్లలో క్రియేటివ్ డైరెక్టర్ గా కొంత కాలం పనిచేశాడు. అమృతం, సింధూరం, సుందరకాండ, ఆరాధన వంటి సీరియల్స్ కు ఎడిటింగ్ డిపార్ట్ మెంట్ లో పని చేశాడు. అలాగే సౌండ్ ఇంజనీరింగ్, డబ్బింగ్ లాంటి టెక్నికల్ డిపార్ట్ మెంట్లల్లో కూడా పనిచేశాడు.

**సినిమా నటుడిగా**

రాజీవ్ కు చాలా రోజుల తరువాత కొన్ని సినిమాల్లో నటించే అవకాశం వచ్చింది.. ఎక్స్ ప్రెస్ రాజా, పంతం, దేవదాస్ సినిమాల్లో నటించే అవకాశం రావడంతో సినిమా రంగంలో మంచి గుర్తింపు వచ్చింది. ఆయన నటన చూసిన సినిమా రంగం హీరోగా అవకాశం కల్పించింది. 'ఏమైపోయావే' సినిమా లో హీరోగా పనిచేశాడు. ఆ సినిమా మంచి సక్సెస్ కావడంతో పాటు మంచి నటన సినిమా రంగంలో మంచి గుర్తింపు పొందాడు. దీంతో మరికొన్ని సినిమాల్లో నటించే అవకాశం వచ్చింది. కానీ రాజీవ్ కు డైరెక్షన్ పై మక్కువ ఉండటంతో ఆ అవకాశాలను వదిలేసుకున్నాడు.

**జాన్ ఫిల్మ్ కు డైరెక్టర్ గా.**

చాలా రోజుల తరువాత రాజీవ్ సిద్ధార్థ్ కు డైరెక్టర్ గా మారాడు. జాన్ అనే మ్యూజికల్ ఫిల్మ్ కు దర్శకత్వం వహించాడు. స్వీయ నిర్మాణంలో గడిచర్ల రాంచరణ్ మ్యూజిక్ అందించి, కల్యాణ్ సమి సినిమాటోగ్రఫీ లో జాన్ మ్యూజికల్ ఫిల్మ్ కు దర్శకత్వం వహించాడు. 2025 నేషనల్ అవార్డు విన్నర్ వి.వి.ఎన్.ఎస్. రోహిత్ పాడిన పాటలకు అద్భుతంగా ఉన్నాయి. మొదటి ఫిల్మ్ అయినప్పటికి ప్రజల నుంచి సినిమా రంగం నుంచి అద్భుతంగా రెస్పాన్స్ రావడం గమనర్హం. సినిమా రంగంతో పాటు రాష్ట్రపతి, గవర్నర్, రాజకీయ ప్రముఖుల ప్రశంసలు అందుకున్నాడు రాజీవ్ సిద్ధార్థ్.



**75 ఇంటర్నేషనల్ అవార్డులు**

రాజీవ్ దర్శకత్వం వహించిన "జాన్" కు ఎన్నో అంతర్జాతీయ అవార్డులు వస్తున్నాయి. సుమారు 75 ఇంటర్నేషనల్ అవార్డులతో పాటు, 50 వరకు రాష్ట్ర స్థాయి అవార్డులను అందుకున్నారు. బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ సింగర్, బెస్ట్ నిర్మాత, బెస్ట్ స్క్రీన్ ప్లే, బెస్ట్ మ్యూజిక్ లాంటి ఎన్నో అద్భుతమైన అవార్డులను అందుకుంటున్నారు. క్రౌన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డు-2025, నేపాల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్- 2025, నాగాలాండ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, ఒన్ లైఫ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, వరల్డ్ సినిమా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డు, గ్లోబల్ ఇండి కెనీ అవార్డ్ లాంటి అనేక ఇంటర్నేషనల్ అవార్డులను జాన్ ఫిల్మ్ తో పాటు డైరెక్టర్, నిర్మాత అయిన రాజీవ్ సిద్ధార్థ్ అందుకున్నారు. దీంతో సినిమా రంగంతో పాటు ప్రముఖులు రాజీవ్ ను, జాన్ మ్యూజికల్ ఫిల్మ్ ను అభినందిస్తున్నారు. అంతే కాకుండా విమర్శకుల ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న కూసుమంచి మండలంలోని ప్రజలు రాజీవ్ కు ఫోన్ ద్వారా అభినందనలు చెబుతున్నారు.

**తల్లిదండ్రుల ప్రోత్సహంతోనే . రాజీవ్**

ఒకప్పుడు హీరోగా "ఏమైపోయావే" సినిమాలో నటించిన నేను, ఇప్పుడు దర్శకుడిగా "జాన్" తో అంతర్జాతీయ అవార్డులు అందుకోవడం నాకు వ్యక్తిగతంగా చాలా ప్రత్యేకమైన అనుభూతి. ఈ ప్రయాణంలోనా అమ్మానాన్నల ఆశీర్వాదం, మిత్రుల ప్రోత్సాహం ఎప్పటికీ మర్చిపోలేనివి. ఇది నా గమ్యం కాదు. ఇది నా కథలో మొదటి అధ్యాయం అనుకుంటున్నాను. మంచి సినిమాలకు దర్శకత్వం వహించి మా ఊరికి, మా జిల్లాకు, మా తల్లిదండ్రులకు పేరు తీసుకొస్తాననే నమ్మకం ఉంది. హీరోగా మరిన్ని సినిమాలు చేసి ప్రజలను మెప్పిస్తానని మాటిస్తున్నాను.



# కదం తొక్కుతూ కదలి రండి

- ప్రజా సమస్యల పరి ష్కారమే సిపిఐ లక్ష్యం
- ఖమ్మం నగరంలో జీపు జాతా





**ఖమ్మం ప్రతినిది ప్రజా జ్యోతి** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్స వాల సందర్భంగా జనవరి 18న జరిగే బహిరంగ సభకు వేలాది మంది కదం తొక్కుతూ కదిలి రావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరి ష్కారమే లక్ష్యంగా వందేళ్లుగా సిపిఐ పని చేస్తుందని అధికార యావ లేకుండా ప్రజల పక్షాన నిలిచిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనని ఆయన తెలి పారు. బుధవారం శతాబ్ది ఉత్సవ ముగింపు సభ ప్రచారంలో భాగంగా ఎన్టీఆర్ సర్కిల్, గ్రేయిన్ మార్కెట్, పాత బస్టాండ్ సెంటర్,ముస్తఫానగర్, రోటరీ నగర్, రామన్నపేట, కొత్త గూడెం తదితర ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన సభల్లో జితేంద రెడ్డి మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఆవిర్భావించిన కమ్యూనిస్టు పార్టీ నాటి స్వాతంత్ర్య పోరాటంలోనూ ఆ తర్వాత నిజాం వ్యతిరేక పోరాటం లోనూ కమ్యూనిస్టు పార్టీ విరోచిత పాత్ర నిర్వహించిందన్నారు. 1925 లో ఈ దేశ సంపూర్ణ స్వాతంత్ర్యానికి తీర్మానం చేసింది తొలుత కమ్యూనిస్టు పార్టీయేనని కాంగ్రెస్ పార్టీ 1927లో సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపుని చ్చిందని జితేందర్ రెడ్డి తెలిపారు. పేషావర్ మీరట్ సహా పలు కుట్ర కేసు లను బ్రిటిష్ ప్రభుత్వం కమ్యూని స్టులపై పెట్టి తీవ్ర నిర్బంధాలకు గురి చేసిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు భారతదేశపు నడిబొ డ్డున నిజాం స్వతంత్ర రాజ్యాంగా ప్రక టించుకున్నప్పుడు భారతదేశంలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ –తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిందని ఆయన తెలిపారు. నాలుగున్నర వేల మంది అమరులయ్యారని తద్వారా నిజాం రాజ్యం భారతదేశంలో విలీన మైందన్నారు. భూమి కోసం భుక్తి కోసం జరిగిన ఆ మహోద్యమం తెలం గాణ ప్రజల్లో చైతన్యానికి కారణమైం దని –జన జీవితంలో మార్పు తెచ్చింద న్నారు.భూ సంస్కరణల చట్టం,దున్నే వాడికే భూమి దక్కాలని,బ్యాంకుల జాతీయకరణ, ఇటీవల జాతీయ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం సహా అనేక పోరాట విజ యాలను కమ్యూనిస్టు పార్టీ సాధించిం దన్నారు. 2024 డిసెంబర్ 26 నుంచి దేశ వ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు జరు గుతున్నాయని ముగింపు ఉత్సవం జన వరి 18న ఖమ్మంలో జరుగుతుందని ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలి రావాలని జితేందర్రెడ్డి పిలుపునిచ్చా రు. ఖమ్మం నగరం ఉద్యమాల గుమ్మం గా నిలిచిం దని ఖమ్మం –నగర ప్రజలు అనేక దశా బ్దాలుగా వామపక్ష పార్టీల ను ఆదరిస్తు న్నారని ఆ క్రమంలోనే జనవరి 18 సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహా రావు, రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ కె జానిమియా, మహ్మద్ సలాం, కొండ పర్తి –గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, సిహెచ్ సీతా మహలక్ష్మి, పగడాల మల్లేష్, ఏనుగు గాంధీ, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గాదె లక్ష్మి నారా యణ, తాటి నిర్మల, నూనె శశిధర్, వరదా నర్సింహారావు, బోడా వీరన్న, మందా వెంకటేశ్వర్లు, సిద్ది శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న కళారూపాలు...**

ప్రచార జాతాల సందర్భంగా ప్రజా నా ట్యమండలి కళాకారులు ప్రదర్శించిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. ప్రత్యే కించి సమకాలిన పరిస్థితులను వివ రిస్తూ పాడిన పాటలు పలువురిని ఆలో చింపజేశాయి. ఈ కార్యక్రమంలో ఆ రెంపుల సతీష్, పల్లెసుద్దుల శ్రీ ను, మనోజ్,చందర్రావు,శ్రీకాంత్,శాంతి, మృతేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ శరణాలయంలో వృద్ధులకు పండ్లు దుప్పట్లు పంపిణీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్ అసోసి యేషన్ సంఘం తరపున మంగళవారం ఖమ్మం శ్రీనివాస్ నగర్ నందు ఉన్న నేను ఉన్నాను అనాథ శరణాలయం లో ఉన్న వృద్ధులుకు పండ్లు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారులు అదా లత్ నరేంద్ వెంపటి వెంకటేశ్వర్లు సూచన మేరకు సంఘం అధ్యక్షుడు ఉపేం దర్ అధ్యక్షుడు నూనావత్ కిషన్ ఆధ్వర్యంలో సెక్రటరీ ఎస్.కె జానీ ఉపాధ్య క్షుడు పాషా మరియు భద్రం రామ్మూర్తి కోశాధికారి సైదులు జాయింట్ సెక్రె టరీ నర్సిరావు ఈసీ నెంబర్లు వడ్ల కొండ శ్రీను గట్ల అంజయ్య సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో సహాయ సహకారాలు అందించడం జరిగింది.సంఘం తరుపున పేరు పేరు నా ప్రతి ఒక్కరికి ధన్యవాదములు.

## సింగరేణి జనరల్ మేనేజర్ ను కలిసిన సర్పంచ్: హీరాలాల్



**కారేపల్లి, జనవరి 7,ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ హీరలాల్ సింగరేణి సంస్థ ఇల్లందు ఏరి యా జనరల్ మేనేజర్ కృష్ణయ్యను బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శా లువాతో సన్మానించి స్వీట్ తినిపించారు.అనంతరం సింగరేణి ప్రభావిత గ్రా మాల అభివృధి గురించి మాట్లాడుతూ భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ అభివృద్ధికి సీసీ రోడ్లు,వాటర్ ప్లాంట్ ,సోలార్ లైట్ ల ను మంజూరు చేయాలని కోరారు. ,అలాగే గ్రామ దేవాలయల అభివృద్ధికి పాత పైపులు,రేకులు ఇవ్వవ లసిందిగా, సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి నిధులనుండి మంజూరు చేయవలసిందిగా వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బానోత్ రాంచందర్, గూగులోత్ బాబు, వార్డు సభ్యులు వాంకుడోత్ గాంధీ, జర్నలిస్ట్ ధరావత్ కళ్యాణ్, బానోత్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## కాల్వవోడ్డు మున్నేరు వంతెన పై కార్లు, ఆటోల రాకపోకలకు అనుమతి

- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బెల్లం సత్యనారాయణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సంక్రాతి పండుగ సందర్భంగా వాహనాల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ఖమ్మం పరిసర ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల జిల్లాలకు వెళ్ళే ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా నేటి నుండి జన వరి 20 వరకు నగరంలోని కాల్వవోడ్డు మున్నేరు పాత వంతెన పై కార్లు, ఆటోల రాకపోకలకు తాత్కాలికంగా అనుమతిస్తున్నట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఖమ్మంలో కేవలం బైపాస్ బ్రిడ్జ్ మీద ఎక్కువ ట్రాఫిక్ వెళ్లడం వలన సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న నేప థ్యంలో కాలవొడ్డు మున్నేరు పాత బ్రిడ్జ్ పైన నుండి ఆటోలు,కార్లు కూడా అను మతించడం జరుగుతుందని, కావున ప్రజలందరూ గమనించగలరని అన్నారు. కేబుల్ బ్రిడ్జ్ అప్రోచ్ రోడ్ కొరకు రెండు వైపులా తవ్వి ఉన్నందున ప్రజలు ఇరుకు మార్గంలో ప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ ప్రయా ణించాలని సూచించారు.

## ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన పగడాల మంజుల





**కారేపల్లి, జనవరి 7, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల సీని యర్ కాంగ్రెస్ నాయకు రాలు, మాజీ ఎంపీపీ పగడాల మంజుల బుధ వారం హైదరాబాదు జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని, వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ తో కలిసి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన జన రంజకంగా కొనసాగుతూ ఉందని, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని కొనియాడారు.

## మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల అడ్మిషన్లు ప్రారంభం



**కారేపల్లి, జనవరి 7, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల తెలం గాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల నందు 2026– 27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కొరకు దరఖా స్తులు స్వీకరించడం జరుగుతుందని కళా శాల ప్రిన్సిపల్ ధారా సావిత్రి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఐదవ తరగతిలో 80 సీట్లకు గాను 60 మైనార్టీలకు,20 ఇతరులకు,ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ,బైపీసీ లలో గ్రూప్ కు 80 సీట్లకు గాను 60 మైనార్టీలకు,20 ఇతరులకు కేటాయించ బడుతుంది. అదేవిధంగా 6,7,8,9,10 తరగతి తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లను మొదటగా మైనార్టీలకు ప్రాధాన్యతనిస్తూ ఇతరులకు అవకాశం కల్పిం చబడును.ప్రవేశాల కొరకు విద్యార్థులు నేరుగా పాఠశాల /కళాశాలలో దరఖా స్తులు చేసుకోవాలి.పూర్తి వివరాలకు ప్రిన్సిపల్:9704770360, పాఠశాల 7995057902 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.ఈ అవకాశాన్ని అర్హత కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని ఆమె పేర్కొన్నారు.

# టిఆర్ఎస్ నూతన సర్పంచులు, ఉపసర్పంచలను అభినందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మంలో నిర్వహించిన బీఆర్ఎస్ నూతన సర్పంచులు, ఉప సర్పంచుల అభినందన సభలో పాల్గొని ప్రసంగించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.ఈ సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతా రావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, హరిప్రియ నాయక్, మెచ్చా నాగేశ్వరరావు, వనమా వెంకటేశ్వరరావు, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు,డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్లు దిండిగల రాజేందర్,ఖమర్, మాజీ ఎమ్మెల్యేలు చంద్రావతి, తాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎండగట్టారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో యూరియా కష్టాలు లేవు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే లైన్‌లలో చెప్పులు కనిపిస్తున్నాయి. షాపుల్లో లేని యూరియా యాప్‌లలో ఎలా వస్తుంది.కాంగ్రెస్ పాలనలో ఎగవేతలు,కూల్చివేతలు. కౌలు రైతులకు ఇస్తామన్న డబ్బులు ఇచ్చారా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చారా రెండేళ్లలో ఏం అభివృద్ధి జరిగింది.కూల్చివేతలు, ఎగవేతలే కనిపిస్తున్నాయి. ఇది సర్వభ్రష్ట ప్రభుత్వం. ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలని కేసీఆర్ పని చేశారు.ఇప్పుడు ఇదే జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నారు. కనీసం రైతులకు యూరియా ఇప్పించలేని పరిస్థితిలో ఉన్నారు. కమీషన్ల కోసమే ఆ ముగ్గురు పని చేసేది. 30 శాతం ట్యాక్స్ నడిపిస్తున్నారు వాళ్లు. ఆరు గ్యారెంటీలు భద్రంగా పెట్టుకోండని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆనాడు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. ఇప్పుడు రెండేళ్లు అయినా గ్యారెంటీలు అమలు కాలేదు. దీనికి భట్టి ఏమి సమాధానం చెబుతారు.అని కేటీఆర్ అన్నారు.

## మరణించిన మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన స్నేహితులు



**వేంసూరు జనవరి 7 ప్రజాజ్యోతి :**మండలంలో అడసర్లపాడు గ్రామానికి చెందిన నీలపాల రాఘవేంద్రఇటీవల కాలంలో అనారోగ్యంతో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి మైత్రి అన్న మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు సాటి మిత్రులు..మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని మిత్రులు సంకల్పించారు.రూ.73200 సేకరించిన నగదును మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూలోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమన్నారు. భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆధారాభిమానాలు ఏ నాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయన్నారు. మిత్రుడు కుటుంబానికి ఎల్లవేళలా తమవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.

## నిషేధించిన సిగరెట్లను విక్రయిస్తే కఠినమైన చర్యలు

- **టాస్క్ ఫోర్స్ ఏసిపి సత్యనారాయణ**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**నగరంలో నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత సిగిరెట్లను విక్రయిస్తున్న కె.సత్యనారాయణ ను అదుపులోకి తీసుకోని ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించి నట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు.నగర పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలో అక్రమంగా అనుమతి లేని,నిషేధించిన సిగరెట్ల విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారంతో స్థానిక పోలీసులతో కలసి సంయుక్తంగా కిరాణా షాపులో తనిఖీలు నిర్వహించారు. షాపు యజమాని అనుమతులు లేని నిషేధించబడిన, హానికరమైన నిషేధిత వివిధ బ్రాండ్ల సిగరెట్ల నిల్వలు షాపులో ఉన్నట్లు గుర్తించారు. సుమారు రూ 84,700విలువ ఉంటుందని తెలిపారు.స్వాధీనం చేసుకున్న పారిస్ సిగరెట్ పెట్టెలు,గరోమ్ సిగరెట్ పెట్టెలు,ఎస్సే గోల్డ్ స్పెషల్ సిగరెట్ పెట్టెలు,ఎస్సే లైట్ స్పెషల్ సిగరెట్ పెట్టెలు అజరం బ్లాక్ సిగరెట్ పెట్టెలు 15 మోండ్ సూపర్‌స్లిమ్స్ సిగరెట్ పెట్టెలు 21 ఉన్నవి అన్నారు.

## వైరా రెండో వార్డ్ కౌన్సిలర్ రేసులో.. తిరుపతి శీను



**ఖమ్మం – వైరా, జనవరి 7 ప్రజాజ్యోతి :**వైరా మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ బజార్ కి చెందిన తిరుపతి శ్రీనివాసరావు రెండో వార్డ్ కౌన్సిలర్ గా పోటీ చేయడానికి ఉత్సాహం చూపుతున్నట్టు తెలిసింది. వార్డ్ బిసి రిజర్వేషన్ అయితే శ్రీనివాసరావు పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ నుండి బీఫామ్ ఆశిస్తున్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తనకు అవకాశం ఇస్తారని శ్రీనివాసరావు ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తు, ప్రజల్లో అభిమానాన్ని పొందుతున్నారు. రెండో వార్డ్ లో నివాసం ఉన్న తమ్మిశెట్టి గురవమ్మకి ఇందిరమ్మ ఇల్లు మంజూరైనప్పటికీ, ఆర్థిక ఇబ్బందుల వల్ల కట్టుకోలేని పరిస్థితుల్లో ఉంటే, బేస్ మట్టం లెవల్ వరకు సిమెంట్ సాయం చేశాడు. అదేవిధంగా నిరుపేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించి ఆర్థిక సహాయం అందిస్తున్నారు. సామాజికసేవ కార్యక్రమంలో సురుగ్గా పాల్గొంటు ప్రజల అభిమానాన్ని పొందుతున్నాడు. వార్డులో మంచి పేరున్న శ్రీనివాసరావుకి కాంగ్రెస్ బీఫామ్ ఇస్తే మంచి మెజారిటీతో గెలుస్తాడని, వార్డు ప్రజలు అనుకుంటున్నారు.

## భాస్వరం కరిగించే బ్యాక్టీరియా పై క్షేత్ర ప్రదర్శన

- **కూలీలతో కలిసి నాట్లు వేసిన మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి**



**పాలేరు ఆర్.సి జనవరి 7 ప్రజా జ్యోతి:**కూసుమంచి మండలంలోని రావి చెట్టు తండా గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి భాస్వరం కరిగించే బ్యాక్టీరియాపై నారు కట్టలు పి ఎస్ బి ద్రావణంలో ముంచే పద్ధతి గురించి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భాస్వరం కరిగించే బ్యాక్టీరియాను వినియోగించడం వలన భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించి మొక్కకు అందుబాటులో స్థితిలోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పి.ఎస్.బి ద్రావణాన్ని విత్తన శుద్ధి ద్వారా, నారుకట్టలు ముంచే పద్ధతి ద్వారా ప్రధాన పొలంలో పశువుల ఎరువుతో కలిపి చల్లడం ఈ మూడు పద్ధతుల్లో ఏదో ఒక పద్ధతిని అనుసరించి వినియోగించవచ్చు అని, తద్వారా భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించడమే కాకుండా భాస్వరం ఎరువులపై పెట్టే ఖర్చును కూడా తగ్గించుకోవచ్చు అని తెలియజేశారు. నారు కట్టలు ముంచే పద్ధతిలో 20 నుండి 25 లీటర్ల నీటిలో 500 మిల్లీలీటర్లు పిఎస్బి ద్రావణాన్ని కలిపి ఎకరానికి సరిపడే నారు కట్టలను 20 నిమిషాల పాటు ముంచిన తర్వాత నాటు వేసుకోవాలి, ప్రధాన పొలంలో వాడే విధానంలో 100 కేజీల పశువుల ఎరువులో ఒక లీటర్ పి ఎస్.బి ద్రావణాన్ని లేదా ఒక కేజీ పీ.ఎస్.బి పొడిని కలిపి చల్లుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి జానీ రైతులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు తరాల పునాదులు గట్టి పడటానికి అంగన్వాడి కేంద్రాలు

- **అంగన్వాడి కేంద్రాలలో అందించే పోషకాహారాని సద్వినియోగం చేసుకోవాలి**
- **బోడియతండా అంగన్వాడీ చిన్నారులకు యూనిఫామ్ లు పంపిణీ**
- **ముఖ్య అతిథిగా బోడియ తండ గ్రామ సర్పంచ్ భూక్య వీరు నాయక్**



**పాలేరు ఆర్.సి జనవరి 07 ప్రజా జ్యోతి :**కూసుమంచి మండలంలోని బోడియా తండ లోని అంగన్వాడీ కేంద్రంలోబుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ భూక్య.వీరు నాయక్ , ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పావతి కలిసి చిన్నారులకు యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లో పనిచేసే టీచర్లు తమ వృత్తిపరంగా న్యాయం చేయాలని, అదేవిధంగా సమయపాలన తప్పనిసరిగా పాటించి బాల బాలికలకు, గర్భిణీ స్త్రీలకు అందించే పోషక ఆహారాలు సక్రమంగా అందజేయాలని ఆయన కోరారు.సర్కార్ పాఠశాలతో సమానంగా అంగన్వాడి కేంద్రాల చిన్నారులకు ఏకరూప దుస్తులు అమలు చేయడం శుభ పరిణామం అన్నారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పోషక ఆహారం అందించాలని ప్రతిరోజూ బాలమృతం ఇవ్వాలని ప్రత్యేక శ్రద్ధతో పిల్లలను చసుకోవాలని ఆయన అన్నారు.చిన్న పిల్లలకు కన్నతల్లి తర్వాత అంగన్వాడీ టీచర్లే తల్లి వంటి వారని పిల్లలను ప్రేమగా చూసుకుంటూ ప్రాథమిక విద్యను అందించడంలో టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలని అంగన్వాడి సెంటర్లో మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఇలా దుస్తులు అందించటం వలన పిల్లల్లో సమానత్వం, ఆత్మ విశ్వాసం పెంచడంతో పాటు హాజరు శాతం మెరుగుపరుతుందన్నారు. కాబట్టి పిల్లల్లో క్రమశిక్షణ, చక్కటి నడవడిక నేర్పించే విషయంలో అంగన్వాడీ టీచర్లు మరింత బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జాటోత్ సంతోష్,పంచాయతీ కార్యదర్శి పూర్ణకంటి నాగరాజు, అంగన్వాడి సూపర్వైజర్ పుష్పవతి, అంగన్వాడి టీచర్లు అనురాధ, కళ్యాణి, సరోజిని, ఏఎన్ఎంలు రాణి, అరుణ, ఆశా కార్యకర్తలు దుర్గ,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, యువకులు మహిళలు చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

